మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు
- వాడవాడలా జెండా ఆవిష్కరణలు



బొమ్మూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేణు, చిత్రంలో చందన నాగేశ్వర్



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ భరత్‌రామ్



రాజమహేంద్రవరంలోని వైఎస్సార్ సీపీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, చిత్రంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రౌతు సూర్యప్రకాశరావు, మేడపాటి షర్మిలారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం జక్కంపూడి రాజా మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ అధినేత జగనన్న పాలన సాగించారన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న నిజం చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఏపీహెచ్‌బీసీ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, నాయకులు నందెపు శ్రీనివాస్, ఆరిఫ్ పాల్గొన్నారు.

▸▸ ఏవీఏ రోడ్డు రామాలయం సెంటర్‌లో యాళ్ల సురేష్, నారాయణపురం వాటర్ ట్యాంకుల వద్ద మాజీ కార్పొరేటర్ మానే దొరబాబు, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కోడి కోట, వై.జంక్షన్ వద్ద అడపా అనిల్ కుమార్, శ్యామల నగర్ పాత సోమాలమ్మ గుడి వద్ద నరవ గోపాలకృష్ణ, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలలో జక్కంపూడి రాజా పాల్గొన్నారు.

మహనీయుల త్యాగం మరువలేనిది : మాజీ ఎంపీ భరత్‌రామ్

దేశ స్వాతంత్ర్యం కోసం మహానుభావులు చేసిన త్యాగాలు మరువలేనివని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. తన కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భరత్‌రామ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అభివృద్ధి చెందుతుందన్నారు. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.

▸▸ కంబాలచెరువు ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో మేడపాటి షర్మిలారెడ్డి, జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎండీ ఆరిఫ్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

▸▸ స్థానిక కృష్ణానగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో సిటీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

▸▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో క్వారీ సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో వేడుకలు జరిగాయి.



ధవళేశ్వరం పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

త్యాగాలను గుర్తుంచుకోవాలి

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన ఎందరో మహావీరుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని కేశవభట్ల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ కేశవభట్ల శ్రీనివాసరావు అన్నారు. మెయిన్ రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున తన తండ్రి కేశవభట్ల ఆదినారాయణ జ్ఞాపకార్థం రైల్వే స్టేషన్‌లోని సఫాయివాలాలు, ఆటో డ్రైవర్లు, లైసెన్స్ పోర్టర్లు, పేదలు 200 మందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ ఓపెన్ లైన్ బ్రాంచ్ కార్మికులకు 150 మిల్లన్ వాటర్ బాటిళ్లు అందజేశారు. కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్ రంగనాథ్, ఆర్పీఎఫ్ సిబ్బంది, సిటీఐ చంద్రమౌళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి : మాజీ మంత్రి వేణు

రాజమహేంద్రవరం రూరల్: స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. బొమ్మూరులోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, వైఎస్సార్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను, ఎన్‌రెడ్‌క్యాప్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ అంగాడి సత్యప్రియ, పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ పాల్గొన్నారు.

▸▸ మెయిన్ రోడ్డులోని గాంధీబొమ్మ సెంటర్‌లో జాతీయ జెండాను మాజీ డీసీసీబీ చైర్మన్, టౌన్ హాలు సెక్రటరీ ఆకుల వీర్రాజు ఆవిష్కరించారు. బొమ్మూరులోని వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్ టీయుసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

▸▸ కవలగొయ్యి రోడ్డులోని ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో డైరెక్టర్ రవిబాబు, ఆల్కాట్‌తోటలోని శ్రీనివాస రామానుజన్ స్కూల్లో అలియన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ముదునూరు వాణిశ్రీ, బొమ్మూరులోని 220 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో ఏపీ ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజినీర్ ఏ.గురుబాబు తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



షిర్డిసాయి విద్యార్థుల ప్రదర్శన



జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి సునీత తదితరులు



బొమ్మూరులోని 220 కేవీ సబ్‌స్టేషన్ వద్ద ఎస్ఈ గురుబాబు తదితరులు



జాతీయజెండాను ఎగురవేస్తున్న అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు



ఎల్ఐసీ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి

▸▸ మోరంపూడిలోని జీవిత బీమా సంస్థ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మువ్వన్నెల రెపరెపలు

కడియం: తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ కె.పోసిబాబు, పోలీస్ స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ బి.తులసీధర్, కడియం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, జేగురుపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పంచాయతీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కెనరాబ్యాంకు సహకారంతో అంబేడ్కర్ స్కాలర్‌షిప్‌లను ప్రతిభ చూపిన విద్యార్థులకు పంపిణీ చేశారు.

▸▸ దుళ్లలో పలు చోట్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య పతాకావిష్కరణ చేశారు. కడియపులంకలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు మల్లు పోలరాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

▸▸ కడియంలోని షిర్డిసాయి విద్యానికేతన్, డాఫ్నీ ఏషియాటిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చార్టర్డ్ అకౌంటెంట్లు ఏ.రామకృష్ణ, టి.శ్రీలేఖ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. స్కూలు చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

కంబాలచెరువు: జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్ఆర్ రాజశేఖర్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

▸▸ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత జాతీయ జెండాను ఎగరవేశారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

▸▸ రాజమహేంద్రవరం జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో జిల్లా కోర్టు పరిపాలన అధికారి ప్రసన్నకుమారి, జిల్లా కోర్టు ఆవరణలోని హాలులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వల వీరేంద్రనాథ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

విద్యాలయాల్లో..

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిగ్రీ కళాశాల విద్య ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ ఎస్.శోభారాణితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

▸▸ ఆదిత్య డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లు ఎన్ఎస్ఎస్ లీడర్ చరణ్ ఆదర్శ్ నాయకత్వంలో వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి పతాకావిష్కరణ చేశారు.

▸▸ లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో కరెస్పాండెంట్ జయ పతాకావిష్కరణ చేశారు. కెనరా బ్యాంకు మేనేజర్ వివేక్ వర్మ విద్యార్థులకు రూ.25 వేల స్కాలర్‌షిప్ అందించారు. పూర్వ విద్యార్థి జస్వంత్ కుమార్ పాఠశాల అభివృద్ధికి రూ.10,116లు విరాళం ఇచ్చారు.

▸▸ శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రాజేంద్ర నగర్‌లోని కచేరి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు జరిగాయి.

వాడవాడలా..

ధవళేశ్వరం: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక అంకుర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన వేడుకలకు వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ సతీమణి జక్కంపూడి సుకీర్తి ముఖ్య అతిథిగా వచ్చేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ కరస్పాండెంట్ మేడబోయిన కాశీవిశాలక్షి తదితరులు పాల్గొన్నారు. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ వద్ద సీఐ టి.గణేష్, ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్ఈ జి.శ్రీనివాస్ జాతీయ పతాకాలను ఎగురువేశారు.

▸▸ ధవళేశ్వరం హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద జీఎస్‌కే హార్లిక్స్ వర్కర్స్ యూనియన్, గోదావరి జీఎస్‌కే యూనియన్ , ఐఎన్‌టీయూసీ వర్కర్స్ యూనియన్, చైతన్య హార్లిక్స్ వర్కర్స్ యూనియన్, తెలుగునాడు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.



సమాచార శాఖ అధికారులను అభినందిస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి



జేగురుపాడులో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న సర్పంచ్ స్టాలిన్



దుళ్ల సచివాలయం వద్ద సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులు



స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న జక్కంపూడి సుకీర్తి



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కేశవభట్ల శ్రీనివాసరావు



ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

క్లుప్తంగా

భానుతేజాస్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



ప్రారంభోత్సవానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి

కంబాలచెరువు: స్థానిక దానవాయిపేటలోని డీఎమ్‌హెచ్ స్కూలు సమీపంలో భానుతేజాస్ మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి గురువారం ప్రారంభించారు. ముందుగా ఆయన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో జాతీయ జెండా ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి హాజరై ఆసుపత్రిలో పలు విభాగాలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ విశల్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ బుద్ధుడు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారికి పూజలు

సీటీఆర్ఐ: గాదాలలోని మహాలక్ష్మి సమేత చిన వేంకటేశ్వరస్వామివారి పీఠంలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గురువారం హోమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాక రంగుల పుష్పాలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో పీఠాధిపతి చిన వెంకన్నబాబు, హేమవతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటమితో అధైర్యపడొద్దు

- పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం
- మాజీ మంత్రి వేణు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: ఎన్నికల్లో ఓటమి చెందామని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రణాళికబద్ధంగా పార్టీని బలోపేతం చేసుకుని గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. సాధ్యం కాని హామీలు, అసత్య ఆరోపణలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ఎందుకు హామీ ఇచ్చారో చంద్రబాబు చెప్పాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, రూ.500 కోట్లు బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ హయాంలో నిర్మాణం చేపట్టిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన రెండో రోజునే నియోజకవర్గంలో రూ.9 కోట్ల విలువైన ఇసుకను దోచేయడం జరిగిందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో ఒక ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తానన్నారు. సమావేశంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై సాంబశివరావుకు అవార్డు



కంబాలచెరువు: కేంద్ర మంత్రిత్వ శాఖ అందించే మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డుకు టూటౌన్ క్రైం పోలీస్ స్టేషన్ ఎస్సై తోటకూర వీర వెంకట సత్యసాంబశివరావు ఎంపికయ్యారు. ఈ మేరకు కేంద్రమంత్రిత్వ శాఖ నుంచి ఆయనకు గురువారం ఉత్తర్వులు అందాయి. కానిస్టేబుల్ నుంచి ఇప్పటి వరకు పోలీసుశాఖలో ఎటువంటి రిమార్కు లేకపోవడంతో సత్యసాంబశివరావుకు ఈ అవార్డు వరించింది. ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు.

సేవలు అభినందనీయం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): జవహర్ వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కేఎస్ఆర్ హాస్పిటల్ అధినేత కీర్తి సుబ్బారావు అన్నారు. స్థానిక ఆల్కాట్‌తోట ఐటీసీఎల్‌కాలనీలోని పలుకు ఆశ్రమ పాఠశాలపైన జవహర్ వాకర్స్ క్లబ్ రూ.12 లక్షలతో నిర్మించిన వసతిగృహాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.


సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి




సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

ధవళేశ్వరం: మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.భాస్కర్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం గురువారం ధవళేశ్వరంలోని తులసి హరి కల్యాణ మండపంలో జరిగింది. భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ప్రభుత్వ మద్యం దుకాణాలలో పని చేస్తున్న సూపర్‌వైజర్లు, సేల్స్ మ్యాన్లు హాజరయ్యారు. భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి నూతన లిక్కర్ పాలసీని తీసుకుని వస్తామని ప్రకటన చేయడంతో బేవరేజ్ సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగాలను కోల్పోతారనే ఆందోళన వ్యక్తం చేశారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాశల రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సహకార్యదర్శి చంద్రారెడ్డి, కోశాధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


ఆకట్టుకున్న పోలీసు జాగిలాల ప్రదర్శన





పోలీస్ జాకీ విన్యాసం, మంత్రి కందుల దుర్గేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పోలీస్ గోల్డీ

సీటీఆర్ఐ: ఆర్ట్స్ కళాశాల మైదానంలో గురువారం పోలీసు శాఖ నిర్వహించిన డాగ్ షో ఎంతగానో ఆకట్టుకుంది. పోలీసు జాగిలాలైన గోల్డీ, బ్రేవో, లక్కీల ప్రదర్శనలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముందుగా పోలీసు శునకం గోల్డీ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్‌కు సెల్యూట్ చేసింది. అనంతరం పుష్పగుచ్ఛంఅందించింది. బస్టాండ్, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాలలో తీవ్రవాదులు అమర్చే బాంబ్‌లను కనుగొనడంలో పోలీసు శునకాలు శిక్షణ పొందాయి. ఇందులో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లో డమ్మీ బాంబులు ఉంచిన లగేజీ బ్యాగ్‌ను కనుగొనడం, అగ్ని ప్రమాద సమయంలో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. వీటి విన్యాసాలను మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన రాముడు, ఎస్పీ డి.నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రశంసించారు.



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అడిషనల్ కమిషనర్ పీఎం సత్యవేణి, ఎస్ఈ పాండురంగారావు, సిటీప్లానర్ మూర్తి, ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న, కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు

ఉత్తమ సేవలకు సన్మానం

సీటీఆర్ఐ: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆర్ట్స్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి తదితరులు ప్రశంసాపత్రాలు అందజేశారు. అడిషనల్ కమిషనర్ సత్యవేణి, ఎస్ఈ పాండురంగారావు, సిటీ ప్లానర్ మూర్తి, డాక్టర్ వినూత్నకు తదితరులకు అవార్డులు లభించాయి.

ధవళేశ్వరం: కానిస్టేబుళ్లు టి.వెంకటేశ్వరరావు, వి.దీవెన కుమారి, ఎల్.ప్రమీల ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కానిస్టేబుల్ శ్రీనివాసరావు ప్రశంసా పత్రంతో పాటు డీజీపీ కామెండేషన్ డిస్క్ బ్రాంజ్ అవార్డును సాధించారు.